


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం 10 నవంబర్ 2025 పేజీలు 03


# మొక్కజొన్న,సోయాబీన్‌కు మద్దతు ధరతో కొనుగోలు ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా రైతుల కోసం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, సోయాబీన్ పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, నార్నూర్ ప్రాంతాల్లో ప్రారంభించగా, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, జైనద్, బేల, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు



కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటలను శుభ్రపరచి, తేమశాతం మొక్కజొన్నకు 14%, సోయాబీన్‌కు 12% మించకుండా ఎండలో ఆరబెట్టి, గ్రామాలవారీగా కేటాయించిన తేదీల్లో సంబంధిత కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను మించిన పంటను కొనుగోలు చేయబడదని స్పష్టం చేశారు. రైతులు తమ పంట నాణ్యతపై అనుమానం ఉంటే ముందుగా కొంత నమూనా తీసుకెళ్లి సంబంధిత మార్కెట్‌యార్డులో పరీక్షించుకోవచ్చని, ప్రమాణాలు సరిపోతేనే పంటను తీసుకురావాలని సూచించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాల వివరాలు, సందేహాల నివృత్తి కోసం రైతులు ఫోన్ నెంబర్: 6300001597ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

### జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన పై

# అవగాహన కార్యక్రమాలు

## - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,నవంబర్09,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై రేపటి (10.11.2025) నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18 వ తేదీన గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### పత్తికీ మద్దతు ధర

# లభించేనా...!

- సీసీఐ నిబంధనలతో అవస్థలు
- క్వింటాలు మద్దతు ధర 8,110
- కాపాస్ యాప్‌తో నేటి నుంచి కొనుగోళ్లు

**బేల, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు పంటలు పండించడం ఒక ఎత్తు అయితే వాటిని అమ్ముకోవడం పెద్ద సవాల్‌గా మారింది. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే, వాటిని అమ్మడం రైతులకు కష్టంగా మారింది. ఈ సంవత్సరం భారీ వర్షాలతో దిగుబడి రాక మార్కెట్లో గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఈ సంవత్సరం కిసాన్ కపాస్ యాప్‌తో సీసీఐ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని నిర్ణయించింది. దీంతో సీసిఐకీ పత్తి అమ్మే రైతులు ముందుగానే స్లాట్ బుక్



చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. బేల మండల కేంద్రంలోని జిన్నింగులో సోమవారం నుంచి సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు మార్కెట్ కార్యదర్శి దేవన్న, సీసీఐ సెంటర్ ఇంచార్జి సుదీర్ తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి విక్రయించే రైతులు నిబంధనల ప్రకారం 12% శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని అన్నారు.

### తీవ్ర చలి పరిస్థితులు నెలకొనున్నందున ప్రజలు పూర్తిగా

# అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,నవంబర్09,సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్రంలో నవంబర్ 11 నుంచి 19 వరకు తీవ్ర చలి పరిస్థితులు నెలకొనున్నందున ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ వేదర్‌మన్ విడుదల చేసిన మ్యాప్ ప్రకారం జిల్లాలో 9-12 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఉదయం, రాత్రి వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మాత్రమే ఇళ్ల నుంచి బయటకు రావాలని, బయటకు వెళ్లేపుడు వెచ్చని బట్టలు, మఫ్లర్లు, తలపాగలు వాడాలని సూచించారు. పల్లెల్లో, పట్టణాల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా మంటలు వేసుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, గ్యాస్ హీటర్లు, కట్టెల మంటలు వాడేటప్పుడు పిల్లలను దూరంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులు, చలి తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

### భీంపూర్ ప్రజల ఐక్యస్ఫూర్తి

# రహదారి మరమ్మతులు

**సిరికొండ, నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం చేస్తుంది అని ఎదురుచూడకూడదు. మనమే ముందుకు రావాలి అనే నమ్మకంతో భీంపూర్ గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలిచారు. సిరికొండ మండలంలోని వాయిపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని భీంపూర్ గ్రామ ప్రజలు పటేల్ నేతృత్వంలో స్వచ్ఛందంగా రహదారి మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటి నుంచి రూ.200, చొప్పున సేకరించి మొత్తం రూ.15,000 నిధులు సమకూర్చారు. ఆ మొత్తంతో గ్రామంలోని ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టి వర్షాల వల్ల దెబ్బతిన్న మార్గాన్ని సరిచేశారు.




గ్రామాభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకొచ్చిన ప్రజల ఈ కృషి ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకంగా మారింది. మన గ్రామం - మన బాధ్యత అనే భావంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెందొర్ దేవ రావ్,పటెల్, మోరే రాంచందర్ పటేల్, చిక్రం జంగు, నాయకర్ తిరుపతి, ఎం క్రిష్ణ, డి గణేష్, డి గొవింద్రవ్, కే బుద్రమ్, రమ్చందర్ తదితరులు పాల్గొన్నారు.



## జెట్టక్కమ్మకు వీడ్కోలు... లక్ష్మీదేవికి ఆహ్వానం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో జెట్టక్కమ్మమను ఊరు దాటించే




పండుగను నిర్వహించినారు. ప్రజలు జెట్టక్కమ్మను ఊరు నుండి వెళ్లగొడుతూ, లక్ష్మీదేవిని ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో అన్ని కాలనీలా ప్రజలు పాల్గొన్నారు.

## కాసుల పంట పండిస్తున్న! రేషన్ బియ్యం?

కాగజ్నగర్, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కొందరు అక్రమ బడా వ్యాపారులకు, మరియు కొందరు లంచగొండి అధికారులకు కాసుల పంట పండిస్తోంది అక్రమరేషన్ బియ్యం దంద? ఈమధ్య అక్రమ రేషన్ బియ్యం పట్టుకునేందుకు నియమితులైన అధికారులు అక్రమ సంపాదనే ధ్యేయంగా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై పెద్ద ఎత్తున ఎమ్ ఎల్ ఎస్ పాయింట్లకు రేషన్ బియ్యం తరలించేందుకు ముడుపులు తీసుకుంటూ సహకరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో ఎంఎల్ఎస్ పాయింట్ కు రాకుండానే గోదాం ఇన్చార్జి మరియు గుత్తేదారు కుమ్మక్కైఒక లారీ బియ్యం దారి మళ్లించారని ఈ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంను వివరణ కోరగా ఈ విషయంపై డి ఆర్ ఓ సురేష్ ఆధ్వర్యంలో ముగ్గురు అధికారులను విచారణకు నియమించామని అక్రమాలు జరిగినట్టు నిరూపణ అయితే ఎంతటి వారి పైన నైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. కొమరం భీం జిల్లాలో 5 ఎంఎల్ఎస్ గోదాంలు ఉండగా నెలకు దాదాపుగా 2500 క్వింటాళ్ల రేషన్ బియ్యం పేద ప్రజల కడుపు నింపేందుకు వస్తుందని కానీ ఆ రేషన్ బియ్యాన్ని అక్రమంగా బడా వ్యాపారులతో కుమ్మక్కై డబ్బులు దండుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు? అందుకు నిదర్శనం ఈమధ్య ఏసీబీకి పట్టుబడ్డ అధికారులే, గతంలో 8399 క్వింటాళ్ల రేషన్ బియ్యం దాదాపు 40 లారీలలో అక్రమంగా తరలించారని దీనిపై తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. ఈ డి టి వోలు బడా వ్యాపారులను వదిలివేస్తూ పొట్టకూటి కోసం కొద్దిపాటి బియ్యం అమ్ముకునే చిరు వ్యాపారులను పట్టుకుంటూ కేసులు నమోదు చేస్తూ తాము తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్టు పై అధికారుల వద్ద మన్ననలు పొందుతున్నారు. నిజాయితీపరులైన ఉన్నతాధికారులు అయితే ఈరోజే ఎం ఎల్ ఎస్ పాయింట్లలో (గోదాములలో) ఉన్న బియ్యాన్ని ప్రజల విలేకరుల సమక్షంలో పరీక్షించి అవి రేషన్ బియ్యమా లేక రైతుల వద్ద వడ్లుకొని రైస్ మిల్లర్లు మర ఆడించినవా అని నిరూపించాలని ప్రజలు కోరుతున్నారు. కొసాకరికి ఈ అక్రమ బియ్యం దందాలు అక్రమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న వ్యాపారులు మరియు అధికారులు. ఈ అక్రమ వసూళ్లకు పాల్పడే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వ్యాపారులు వాపోతున్నారు. ఈ అక్రమాలలో క్రింది స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారుల దాకా ముడుపులు ముడుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.అందుకే ఈ అక్రమ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని గుసగుస లాడుకుంటున్న ప్రజలు.

### పదోన్నతి పొందిన ఉద్యోగులను
## సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతి పొందిన క్లాస్మేట్స్ కు ఘనంగా సన్మానం**

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఉద్యోగాల్లో అంచలంచెలుగా పదోన్నతి పొందిన క్లాస్మేట్లను ఆదివారం జన్నారం మండల కేంద్రంలో గల పిఆర్టియు భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. 1986- 87 లోని జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతులు పొందిన నలుగురు పూర్వ విద్యార్థులను సహచర పూర్వ విద్యార్థులు సన్మానించి అభినందించారు. పదోన్నతి పొందిన వారిలో జగిత్యాల జిల్లా మైనార్టీ కార్పొరేషన్ వెల్ఫేర్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పొందిన ఆర్.చిత్రు పటేల్, అలాగే ఉట్నూర్ మండలంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన సిహెచ్.లక్ష్మణ్, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పదోన్నతి పొందిన దస్తగిరి, జగిత్యాలలో ఏఆర్ ఎస్ఐ గా పదోన్నతి పొందిన జి నర్సయ్య లున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ చిన్ననాటి ప్రేమను గుర్తుంచుకొని తమను ఈరోజు సహచరులు సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే తరహాలో ఎప్పటికీ ఉండాలన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు :

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై రేపటి (10.11.2025) నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18 వ తేదీన గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాహౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం

**మంచిర్యాల టౌన్, నవంబర్ 9,సూర్య మేజర్ న్యూస్:**

టిఎన్జీవోస్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో హౌసింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ పైన సెక్షన్ 29 ప్రకారం ఎంక్వయిరీ జరిగింది. ఆ ఎంక్వైరీ కి సంబంధించిన రిపోర్టును సర్వసభ్య సమావేశంలో చదివి సభ్యులకు వినిపించారు. దాదాపు 74 మంది సభ్యులు హాజరైరు. సభ్యులు అందరూ ఏకగ్రీవ ఆమోదంతో సభలు ప్రవేశపెట్టిన ఎజెండా అంశంలో పై ఏకవాక్య తీర్మానంతో అమోదించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ మొండయ్య, హనుమంతరావు, ఇంతియాజ్ అహ్మద్, గోపాల్, శ్రీపతి బాపు రావు, పొన్న మల్లయ్య, డి సి ఓ మోహన్, పర్యవేక్షకులుగా మల్లారెడ్డి, ఏవిఆర్డి ప్రసాద్, హౌసింగ్ సొసైటీ ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రేసిడెంట్ కేటీఆర్ ని కాల్సిన
## ఉట్నూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

**మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్ రావు**

ఉట్నూర్ సూర్య మేజర్: హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కాల్సిన ఉట్నూర్ బి ఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు మాజీ ఎంపీపీ పంద్రా జైవంత్ రావు దుట మహేందర్ మాజీ ఉప సర్పంచ్ కుల సత్యన్నా అజ్మీరా జయచంద్ర గవస్కర్ సాజిద్ సిద్ధిఖి మర్యాద పూర్వకంగా కలిశారు.

### నిర్లక్ష్యంగా కోసుపటేల్గూడ బీటీ రోడ్డు
## రాకపోకలకు ఇబ్బందులు

**- యువత శ్రమదానంతో ముందుకు**

**సిరికొండ, నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలం కోసుపటేల్గూడలో బీటీ రోడ్డు పనులు సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో రోడ్డు గుంతలతో నిండిపోయి, వాహన రాకపోకలు సవాలుగా మారాయి. ప్రతి రోజూ వ్యవసాయ పనులకో, ఉద్యోగాలకో, పాఠశాలలకో వెళ్ళే వారు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పెద్దల నేతృత్వంలో స్థానిక యువకులు శనివారం స్వచ్ఛంద శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు దెబ్బతిన్న భాగాలను సరిచేయడానికి వారు ముందుకు వచ్చారు. అధికారులు పలు మార్లు హామీలు ఇచ్చినా, పనులు పూర్తి కాలేదని, ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడడం కంటే తామే చేసుకోవడం మేలని మేమే ముందుకు వచ్చి సరిచేస్తున్నామని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు అధికారులను పిలిచి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, బీటీ రోడ్డు పనులను యథావిధిగా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ఇస్రు, జనార్దన్, రమేష్, సాగర్, ఆత్మరాం, మహేష్, పాండు, మారుతి, శంకర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## రాస్తారోకో చేస్తున్న యాదవ సంఘం నాయకులు

**దురుసుగా మాట్లాడిన ఎఫ్బిఓ పై చర్యలు తీసుకోవాలని**

**యాదవ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో**

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం గొండుగూడ అడవిలోకి మేకలను మేపడానికి వెళ్లిన తమను బీట్ ఆఫీసర్ లాల్బాయి అడ్డుకొని నానా బూతులు తిడుతూ, బెదిరిస్తూ బైక్ ను తీసుకొని నెల రోజులైనప్పటికీ ఇప్పటికీ ఇవ్వడం లేదని, అడిగినప్పుడల్లా ఏదో కుంటి సాకులు చెబుతూ దాటవేస్తుందని, ఆమెను ఉన్నత అధికారులు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జన్నారం మండల కేంద్రంలో గల వాగు వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడంతో ఇరువైపుల వెళ్లే వాహనాలు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష అక్కడికి చేరుకొని బలవంతంగా రాస్తారోకో చేస్తున్న వారిని తొలగించారు. ఏ సమస్య ఉన్నా సంబంధిత అధికారులతో



మాట్లాడుకోవాలి కానీ రాస్తారోకో చేసి ఇబ్బందులు చేయడం సరికాదని అనూష తెలిపారు. అక్కడి నుంచి వెళ్లి ఎఫ్బిఓ కార్యాలయం ముందు బైఠాయించారు. ఎఫ్ డి ఓ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో కొద్దిసేపు బైఠాయించి బీట్ ఆఫీసర్ లాల్బాయ్ పై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అడవిలోకి మేకలను మేపడానికి వెళు న్నామని, కావాలని బీట్ ఆఫీసర్ అడ్డుకొని ఇబ్బందులకు గురిచేస్తుందని, అంతే కాకుండా బైకులు తీసుకొని నెల రోజులు ఐనప్పటికీ ఇప్పటికీ ఇవ్వలేదని, ఎన్నిసార్లు అడిగినా పొంతన లేని సమాధానాలు చెప్తూ దాటవేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో బీట్ ఆఫీసర్ లాల్ బాయిని సంప్రదించగా తాను ఎవరినీ బూతులు తిట్టలేదని, అడవిలోకి ఈరోజు అధికారులు వస్తున్నారు అని చెప్పడం మాత్రమే జరిగిందని, అంతకు మించి తాను ఏ మాత్రం మాట్లాడలేదని, కేవలం తన పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, అది సరికాదన్నారు. ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ మమతను సంప్రదించగా గత నెల 11న ఈ సంఘటన జరిగిందని, విధి నిర్వహణలో బాగంగానే బీట్ ఆఫీసర్ సామరస్యంగానే మేకల కాపరికి ఈరోజు తొందరగా వెళ్లిపోవడానికి చెప్పారే కానీ ఎవరినీ బూతు మాటలు తిట్టలేదని తెలిపారు. చెప్పిన మాటలు ఖాతరు చేయకపోవడంతోనే బైకులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కావాలని తమ సిబ్బందిపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం 10 నవంబర్ 2025

## లభ్యమైన శ్రావణ్ మృతదేహం

**జన్నారం, నవంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

జన్నారం మండలం బాదంపల్లి గోదావరికి స్నానానికి వెళ్లిన గుండ శ్రవణ్ కుమార్ ప్రమాదవశాత్తు గోదావరి లో పడి గల్లంతైన శ్రవణ్ కుమార్ మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. గల్లంతయిన రోజు గజ ఈత



గాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ దొరకకపోవడంతో ఎట్టకేలకు ఆదివారం ఉదయం బాదంపల్లి సమీపంలో గల గోదావరి నది పక్కన నీటిలో ఉన్న చెట్ల పొదల్లో లభ్యమైంది. ఉదయం గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు చెప్పడంతో హుటాహుటినా గోదావరి ప్రాంతానికి వెళ్లారు. గజ ఈత గాళ్ళతో పొదల్లో చిక్కుకున్న మృతదేహాన్ని బయటకు తీయడంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. ఈ మేరకు మృతుడి తండ్రి లచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేయండి

బోథ్: నవంబర్ 09.సూర్య మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ, బోథ్, సోనాల, బజార్హత్నూర్, గుడిహత్నూర్ మండలాల్లో ఎర్ర ఇసుక లేనందున



ఇచ్చోడ మండలం బాబ్జిపేట గ్రామంలో కడెం వాగు పరివాహక ప్రాంతం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా కి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం పసుల చంటి,చట్ల ఉమేష్, అచ్చుతానంద రెడ్డి లు ఇసుక సమస్యలు వివరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీవో ఇకనుంచి ఇసుక సరఫరాకు అంతరాయం లేకుండా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు అందించవలసిందిగా ఆదేశించారు. ఇచ్చోడ మండల ఇన్చార్జి తాసిల్దార్, సర్వేయర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం బాబ్జిపేట ప్రాంతంలోని ఇసుక రీచ్ లను పరిశీలించి ఫారెస్ట్ మరియు జిల్లా కలెక్టర్ గారికి భౌతిక వాస్తవ పరిస్థితులను తెలియజేయడం జరిగింది. రెండు మూడు రోజుల్లో కేవలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపిడివో మరియు తాసిల్దారుల అనుమతితో ఇసుక సరఫరా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్ ఇవ్వాలి

### - ఆర్కే 7 బెనిఫిట్ సెక్రటరీ మారపల్లి సారయ్య

**శ్రీరాంపూర్, నవంబర్ 09 (సూర్య మేజర్ న్యూస్):**

సింగరేణి రిటైర్ అయిన కార్మికులకు దీపావళి బోనసు, లాభాల వాటా వెంటనే చెల్లించాలని ఆర్కే 7 గని పిట్ సెక్రెటరీ మారపల్లి సారయ్య



యాజమాన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తూ అనారోగ్య కారణాల చేత అన్ఫిట్ అయిన లేదా పదవీ విరమణ పొందిన కార్మికులకు దీపావళి బోనస్, లాభాల వాటా వెంటనే చెల్లించాలని, యాజమాన్యం చెల్లించి వారి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు చేయాలని, వారికి సంబంధించిన వారికి రావలసిన అన్ని రకాల తొందరగా ఇచ్చేలాగా యాజమాన్య చర్యలు తీసుకోవాలని, రిటైర్ అయిన కార్మికులు నవంబర్ నెలలో జీవన్ ప్రమాణ యొక్క సర్టిఫికెట్స్ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నస్పూర్, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ కాలనీలోని నాగార్జున ఎవర్గ్రీన్ హై స్కూల్ 2003 2004 బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. విద్యార్థులు గత స్మృతులను తెలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పరమేశ్వర్, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, విద్యార్థులు తిప్పని లింగమూర్తి, రఘు, అంజన్, అశోక్, సదానందం, జ్యోతి, మీనా, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టిపిపి పనులను పరిశీలించిన సీఎం డి బలరాం

**జైపూర్ నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఎస్టిపిపి లో జరుగుతున్న పనులను సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ పరిశీలించారు. ఈ క్రమంగా ఆయన డైరెక్టర్ ఈ అండ్ ఎం తిరుమల రావు తో కలిసి స్థానిక ఎస్టిపిపిని సందర్శించారు.మొదటగా వారు ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటి



అనంతరం 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ బలరాం నాయక్ మాట్లాడుతూ త్వరలో మూడో యూనిట్ కు సంబంధించిన భూమి పూజ ఉండబోతుందన్నారు. కావున అధికారులు అన్ని విధాలుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించి,మూడవ ప్లాంటును సకాలంలో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.మిథనాల్ ప్లాంట్ సందర్శించి, ప్లాంట్ నిర్మాణం పూర్తి అయినందున ప్రస్తుతం ట్రాయల్ రన్ చేపడుతున్నారని తెలిపి, మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని వివరించారు. నీటి బిందువు జలసింధువు లో భాగంగా ప్లాంట్ లో నిర్మించిన ఐదు నీటి కుంటలను పరిశీలించి, నేడు అవి జలకలతో నిండుకుండలా కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి, జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు, జీఎం(పిసిఎస్) మదన్మోహన్ , ఎజిఎమ్ సోలార్,ఎస్. శ్రీనివాస్, సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యం.. కూలి మృతి

**మందమర్రి, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

డ్రైవర్ నిర్లక్ష్యంతో కాంక్రీట్ మిల్లర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పనుల నిమిత్తం కూలీగా వలస వచ్చిన బీహార్ రాష్ట్రంలోని పాట్నాకు చెందిన కాచు ప్రసాద్(43)



పని చేసి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఊహించని ప్రమాదంతో దుర్మరణం చెందాడు. పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు పట్టణం లోని మందమర్రి (వి) సబ్ స్టేషన్ వెనకాల గల స్థలంలో విద్యుత్ ట్రాన్స్మిషన్ లైన్లో కాంక్రీట్ పనులు చేసేందుకు రెండేళ్ల క్రితం బీహార్ రాష్ట్రం నుండి కొంత మంది యువకులు వలస వచ్చి గత రెండు నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం వరకు పనులు చేసి భోజనం చేసిన అనంతరం కాచు ప్రసాద్ అనే వ్యక్తి పక్కనే ఉన్న పత్తి చేనులో విశ్రాంతి తీసుకుంటుండగా కాంక్రీట్ మిక్సర్ మిల్లర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపి విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తి పై నుండి వాహనం నడిపించడంతో ప్రసాద్ తలపై నుండి వాహనం వెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారం అందుకున్న సర్కిల్ సీఐ కె శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ లు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుని బంధువులకు సమాచారం అందించారు. వారు వచ్చిన తర్వాత ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు.



## ఆకట్టుకున్న హెచ్ఎం నృత్య ప్రదర్శన

**కాసిపేట, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని పెద్దనపల్లి యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యారాలుగా విధులు నిర్వహిస్తున్న శారద ఉత్తమ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో అఖిలభారత సర్వీస్ సంగీత



నృత్య, నాటక పోటీలను తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో శాస్త్రీయ నృత్య విభాగంలో హెచ్ఎం శారద పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఉత్తమ ప్రదర్శనకు గాను తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ నీరజాక్షి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

## అద్భుతం అమోఘం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మామడ నవంబర్ 9 సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా మామడ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 2002-2003 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు విలువైన సందేశాలను ఇచ్చినారు. విద్యార్థులు మాట్లాడుతు తమ స్నేహితులను ఈ సందర్భంగా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. అనంతరం ఒకరి యోగక్షేమాలను ఒకరు అడిగి తెలుసుకున్నారు. ఆడుతూ పాడుతూ, పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సాయంత్రం వరకు గడిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాపురెడ్డి, సురేష్, రఘోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రావ్, లక్ష్మి, శ్రీదేవి,మల్లేష్, అమంద శంకర్, పూర్వ విద్యార్థులు ఫణిందర్, రవి, లింగన్న, ఫారుఖ్, లక్ష్మణ్, కిషన్ తదితరులు ఉన్నారు.



## జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ గోడం నగేష్

**సిరికొండ, నవంబరు 9, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని పొన్న గ్రామానికి చెందిన జవాన్ జింబాజిరావు పటేల్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన



నివాసానికి చేరుకున్న ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ జవాన్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన జవాన్ల త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. వీరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీవీ రమణ, కనపర్తి చంద్రకాంత్, మాణిక్ రావు కాగనే, ఎస్.ఏ. రవీంద్ర చారి, మాటే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికీ మద్దతు ధర లభించేనా...!

### సీసీఐ నిబంధనలతో అవస్థలు..

### క్వింటాలు మద్దతు ధర 8,110.

### కాపాస్ యాప్ తో నేటి నుంచి కొనుగోళ్లు..

**బేల, నవంబర్ 9, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులకు పంటలు పండించడం ఒక ఎత్తు అయితే వాటిని అమ్ముకోవడం పెద్ద సవాల్ గా మారింది. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే, వాటిని అమ్మడం రైతులకు కష్టంగా మారింది. ఈ సంవత్సరం భారీ వర్షాలతో దిగుబడి రాక మార్కెట్లో గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం ఈ సంవత్సరం కిసాన్ కపాస్ యాప్ తో సీసీఐ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని నిర్ణయించింది. దీంతో సీసిఐ కీ పత్తి అమ్మే రైతులు ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. బేల మండల కేంద్రంలోని జిన్నింగులో సోమవారం నుంచి సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు మార్కెట్ కార్యదర్శి దేవన్న, సీసీఐ సెంటర్ ఇంచార్జి సుదీర్ తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి విక్రయించే రైతులు నిబంధనల ప్రకారం 12% శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని అన్నారు.